క్లుప్తంగా

ఘనంగా గంథోత్సవం



గంథోత్సవంలో ముస్లిం మతపెద్దలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పుత్తేరి గ్రామంలో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో గ్రామస్తులు గంథోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నాగూర్ మస్తానయ్య మాను వద్ద ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం డప్పులు కొడుతూ గ్రామంలో గంథోత్సవం నిర్వహించారు.

పాఠశాల పేరు మార్చాలని తీర్మానం

నారాయణవనం: మండలంలోని భీమునిచెరువు ప్రాథమికోన్నత పాఠశాల పేరు మార్చాలని శుక్రవారం గ్రామ సభలో ఏకగ్రీవంగా ఆమోదించి, మండల, జిల్లా అధికారులకు తీర్మానం పంపినట్లు సర్పంచ్ మురుగేశం, జేసీఎస్ చైర్మన్ కోనేటి బాబు తెలిపారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని మండలంలోని 19 పంచాయతీలలో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించినట్లు ఎంపీడీఓ గుణశేఖర్, ఈఓపీఆర్డీ డాక్టర్ వేణయ్య తెలిపారు. మురుగేశం, కోనేటి బాబు మాట్లాడారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచనలతో పాఠశాల పేరును భీమునిచెరువు యూపీ స్కూల్‌గా మార్చడానికి తీర్మానం చేసినట్లు తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం తిరుపతికి చెందిన ప్రకాష్‌రెడ్డి, శిరీష, భావనారెడ్డి, భవనాష్‌రెడ్డి రూ.15వేలు విరాళాన్ని పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుకు అందజేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు వేణుగోపాల్‌రెడ్డి, ప్రశాంత్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

హైవేలో బారికేడ్ల ఏర్పాట్లు

నారాయణవనం: స్థానిక జాతీయ రహదారి బైపాస్‌లోని క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాల నివారణకు శుక్రవారం క్రాసింగ్ బారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు. ఎస్‌ఐ పరమేష్ నాయక్ మాట్లాడుతూ, పుత్తూరు నుంచి తమిళనాడులోని ఊత్తుకోట వరకు జాతీయ రహదారిని కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంతో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో వాహనాల వేగం పెరగడంతో ప్రమాదాలకు అవకాశం కలిగినట్లైందని అన్నారు. మంగళవారం జాతీయ రహదారిలోని భీమునిచెరువు క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని సోనియా(15) మృతి చెందిందన్నారు. స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు అనుమతులు లేకపోవడంతో బైపాస్‌లోని భీమునిచెరువు, కసిమిట్ట, సముదాయం కూడళ్ల వద్ద క్రాసింగ్ బారిగేట్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఇద్దరిపై కేసు

ఏర్పేడు: దాడి చేసిన ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి తెలిపారు. మండలంలోని పంగూరు ఎస్సీ కాలనీకి చెందిన శ్యామ్‌కుమార్‌పై అదే గ్రామానికి చెందిన నవీన్, జయచంద్ర, కుటుంబ సభ్యులు ఈ నెల 11న దాడి చేసి గాయపరచినట్లు చెప్పారు. శుక్రవారం రాత్రి బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

మండలంలోని వికృతమాల వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీహరి శుక్రవారం రాత్రి తెలిపారు. ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పోలీసుల చలివేంద్రం ప్రారంభం

సత్యవేడు: పోలీసులు స్థానిక ఆర్టీసీ బస్టాండులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు. దూరప్రాంతాలకు వచ్చిపోయే ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పోలీసులను ఆయన అభినందించారు. తొలుత ఆయన ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం వెంకటరమణ, ఎస్‌ఐ పురుషోత్తం రెడ్డి, గురుప్రసాద్, శ్రీనివాసులు, డిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కన్నావరం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ధనలక్ష్మి, గురునాథం, సర్పంచ్ జయంతి, బాలకృష్ణ, భాస్కర్, జీవ, సుమన్, హరి, ఎబినేజర్, జోసెఫ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు

శ్రీకాళహస్తి: పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయంలో శుక్రవారం వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ, 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి సురక్షితంగా ఎలా బైటపడ్డాలో ప్రదర్శనపూర్వకంగా అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. గోడపత్రికలను ఆవిష్కరించారు.

అంబేడ్కర్ ఆశయాలతో ముందుకు..

- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

నారాయణవనం/సత్యవేడు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ఆయన అడుగు జాడల్లో పయనించాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం నారాయణవనం మండల కేంద్రం బైపాస్‌లోని అంబేడ్కర్, వైఎస్సార్ విగ్రహాలకు, సత్యవేడులో అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పార్టీ నాయకులతో కలిసి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. భారీ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేసి మాట్లాడారు. దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, సంక్షేమానికి అంబేడ్కర్ చేసిన చేసిన సేవలు శ్లాఘనీయమని ప్రస్తుతించారు. రాజ్యాంగ పరంగా సంక్రమించిన రిజర్వేషన్లను పొందుతున్న ప్రతి ఒక్కరూ అంబేడ్కర్‌ను సదా స్మరించుకోవాలన్నారు. అంబేడ్కర్ అడుగు జాడల్లో నడుస్తూ వర్ణ, వర్గ విభేదాలకు తావు లేకుండా రాష్ట్ర ప్రజలకు జగనన్న ప్రభుత్వం సంక్షేమాన్ని ఫలాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, జేసీఎస్ చైర్మన్ కోనేటి బాబు, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప, ఏఎస్‌ఐ షణ్ముగం, పార్టీ నాయకులు ఏకాంబరం, అన్నాదొరై, చిన్నదొరై, మణిరెడ్డి, సారకాయలు, మనోహర్, బాలాజిరెడ్డి, గోపాల్, ఏలుమలై, ఆర్ముగం, అయ్యప్ప, చీరాలయ్య, సర్పంచులు సాయిరవి, ధర్మలింగం, సుబ్రమణ్యం రెడ్డి, రామ్మూర్తి, ఎంపీటీసీ సభ్యులు, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బందెల బాలయ్య, సత్యవేడు మండల పార్టీ కన్వీనర్ కే. సుశీల్‌కుమార్ రెడ్డి, మాస్టర్ స్కూల్ చైర్మన్ కే. చంద్రశేఖర్ రెడ్డి, సురుటుపల్లి చైర్మన్ ఏఎంఎం బాలాజీ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బి. సోమశేఖర్, తహసీల్దారు శ్రీదేవి, ఎస్‌ఐ పురుషోత్తం , శేఖర్, వ్యవసాయ సలహామండలి చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి, సన్యాసయ్య, సెంథిల్, సురేష్‌కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగలాపురంలో..

పిచ్చాటూరు: నాగలాపురం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సుధ అధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అలాగే మండల కార్యాలయ ఆవరణ, ఆర్టీసీ బస్టాండు, టీపీ కోట రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహాలకు పార్టీ నాయకులు, దళిత సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ అపరంజిరాజు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు చిన్నదొరై, సత్యవేడు నియోజకవర్గ వైఎస్‌ఆర్ టీయూసీ అధ్యక్షులు ఎస్‌ఎం సురేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



నారాయణవనం : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు మండలంలో..

పిచ్చాటూరు: మండలంలోని గోవర్ధనగిరిలో మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు, పిచ్చాటూరు సచివాలయంలో సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రా రెడ్డి, సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి, అడవికొడియంబేడు సచివాలయంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు నివాళులర్పించారు. స్థానిక క్యాంప్ గ్రౌండ్, నీరువాయి పంచాయతీ కార్యాలయం ఎదుట, కారూరు, గోవర్ధనగిరి బస్టాండులో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు ఆయన సేవలను స్మరించారు. సచివాలయ మండల కన్వీనర్ తొప్పయ్య, దళిత సంఘం నాయకులు రజని, గోవిందన్, వెంకటేష్, మోహన్ పాల్గొన్నారు.

వరదయ్యపాళెం మండలంలో..

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సంఘం నాయకులు చిన్నా, చెల్లయ్య, వెంకటేశ్వర్లు, ముద్దుకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే డైనమిక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొప్పన శ్రీనివాసులు, సభ్యులు అన్నదానం చేశారు. మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. రాచర్లలో అంబేడ్కర్ సంఘ నాయకులు గిరిప్రసాద్, భూషణం, రెడ్డిప్రసాద్, బాలరాజు, పొలు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి అన్నదానం చేశారు.

కేవీబీపురంలో..

కేవీబీపురం: కేవీబీపురంలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నేతలు గవర్ల కృష్ణయ్య, తేరణి ధనుంజయరెడ్డి, లాల్‌బాబు యాదవ్, నందకుమార్ తదితరులు గజమాల వేసి నివాళులు అర్పించారు. రాజులకండ్రిగకు చెందిన దళిత నేత పరశురాముడు ఆధ్వర్యంలో యువకులు ట్రాక్టర్‌లో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. ఎస్‌ఐ సునీల్, నేతలు పురుషోత్తం, గాలి దయాకర్, శాస్త్రిరాజు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: మండల అంబేడ్కర్ ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి అంబేడ్కర్ జయంతిలో ఆయన చిత్రపటానికి ఎస్‌ఐ మంజునాథరెడ్డి, పల్లమాలలోని అంబేడ్కర్ విగ్రహానికి సీఐ విక్రమ్, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, సంజీవయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్నదానం చేశారు. బుచ్చినాయుడుకండ్రిగలో అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా సోషల్ మీడియా కో–కన్వీనర్ వేలూరు రాకేష్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ గురవయ్య పాల్గొన్నారు. కాంపాళ్లెం గ్రామ దళితవాడలో నూతనంగా అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కనమనంబేడులోనూ వేడుకలు నిర్వహించారు.



పిచ్చాటూరు సచివాలయంలో..



సత్యవేడు: పేదలకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



వరదయ్యపాళెంలో అన్నదానం..



నాగలాపురం మండల కార్యాలయంలో..



వరదయ్యపాళెం : రాచర్లలో..



పిచ్చాటూరు: అంబేడ్కర్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు



కేవీబీపురంలో..



బీఎన్‌కండ్రిగ: పల్లమాలలో నివాళులు అర్పిస్తున్న సీఐ, పార్టీ నాయకులు



బీఎన్‌కండ్రిగ : రక్తదానం చేస్తున్న యువకులు

శ్రీకాళహస్తి నియోజకవర్గం

అంబేడ్కర్ కృషితోనే బడుగుల అభ్యున్నతి

- తిరుపతి ఎంపీ గురుమూర్తి

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆర్టీసీ కూడలి వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి, బియ్యపు పవిత్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీ మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతోందని ఆయన సేవలను స్మరించారు. నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, గాదిపాకుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఇక స్కాట్స్ అండ్ గైడ్స్ కూడా నివాళులు అర్పించారు. పెండ్లిమండపం వద్ద వైఎస్ఆర్‌సీపీ నాయకులు మిద్దెల హరి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

- ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కామేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పేదలకు అన్నదానం చేశారు.
- ఏపీబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. దళిత నాయకుడు డాక్టర్ కల్లూరు చెంగయ్యను ఎంజీఎం గ్రూప్స్ అధినేత గుడ్లూరు మల్లికార్జున్‌నాయుడు సన్మానించారు. ఇక అలాగే పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కూడా అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

శ్రీకాళహస్తి మండలంలో..

శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి మండలం చెర్లోపల్లెలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకుడు బావులూరు అంకయ్య పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. సర్పంచ్ మునగాల పుష్పాంజలి, కో–ఆపరేటివ్ చైర్మన్ మునగాల మధుసూదన్‌రావు, సచివాలయ కన్వీనర్లు మధుమోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లునాయుడు, రాజ, లడ్డు పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రెడ్డిపల్లె సర్పంచ్ వెంపల్ల సురేంద్రయాదవ్, ఎగువవీధి సచివాలయంలో సచివాయ కన్వీనర్లు కోటీశ్వరరెడ్డి, బద్రయ్య, నారాయణ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఊరందూరు దళిత కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి రూరల్ సీఐ అజయ్‌కుమార్, ఎస్సీ సెల్ నాయకులు రంగయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు.

రేణిగుంటలో..

రేణిగుంట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గొప్ప దార్శనికులని మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. రేణిగుంట చేపల మార్కెట్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళి అర్పించి మాట్లాడారు. ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, మండల కో–ఆప్షన్ సభ్యుడు సుభాన్‌రాజ, వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు రసూల్, పంచాయతీ ఈఓ విజయభాస్కర్, ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియస్‌రాజు, సీపీఐ మండల కార్యదర్శి తుల సీరాజన్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని తారకరామానగర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు మన్యం శ్రీనివాసులురెడ్డి, గుత్తివారిపల్లెలో సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సర్పంచ్ మంజుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

ఏర్పేడు మండలంలో..

ఏర్పేడు: మండలంలో వికృతమాలలో ఆదర్శ సేవా సంస్థ వ్యవస్థాపకుడు ఐతేపల్లి గురునాథం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఊరేగించారు. తొలుత గ్రామ పొలిమేరలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. నచ్చనేరిలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, ఏర్పేడులో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, అంబేడ్కర్ సంఘ నాయకుడు వాసుదేవులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వికృతమాలలో జెడ్పీటీసీ తిరుమలయ్య, పల్లంలో ఎంపీపీ గీత నేతృత్వంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. సీతారాంపేట, అంజిమేడు, పెన్నగడం, కందాడు, మేర్లపాక, జంగాలపల్లెలోనూ ఘనంగా వేడుకలు నిర్వహించారు.



శ్రీకాళహస్తి : అన్నదానం చేస్తున్న డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం



రేణిగుంటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న పవిత్రారెడ్డి



శ్రీకాళహస్తి : నివాళులు అర్పిస్తున్న వడ్లతాంగల్ బాలాజీప్రసాదరెడ్డి



శ్రీకాళహస్తి రూరల్: చెర్లోపల్లె దళితకాలనీలో..



శ్రీకాళహస్తి రూరల్: ఊరందూరు దళితకాలనీలో నివాళి అర్పిస్తున్న రూరల్ సీఐ అజయ్‌కుమార్



ఏర్పేడు : వికృతమాలలో..

తెలంగాణ కంటే పదిరెట్ల గృహ నిర్మాణాలు

- ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

శ్రీకాళహస్తి: ఆర్థికంగా బలపడిన తెలంగాణ రాష్ట్రం కంటే ఆంధ్రాలోనే పది రెట్లు గృహ నిర్మాణాలను చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదేనని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం టిడ్కో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా సదుపాయాలు కల్పించకుండా టిడ్కో ఇళ్ల నిర్మాణాలను వదిలేసిందని, వాటి సముదాయాల మధ్య వైఎస్సార్ సీపీ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన మురుగుకాలువలు, విద్యుత్ లైన్లు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లను నిర్మిస్తోందన్నారు. త్వరలోనే లబ్ధిదారులకు ఇళ్లను అప్పగిస్తారన్నారు. కార్యక్రమంలో రత్నంరెడ్డి, పెరుమాల్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



మురుగు కాలువల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

కల్యాణం.. కమనీయం

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 11 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ప్రసన్న వేంకటేశ్వరస్వామి విగ్రహానికి అభిషేకం చేశారు. ఉత్సవమూర్తులను పూలతో అలంకరించి, భక్తజన సందోహం నడుమ వేదపండితులు కల్యాణోత్సవం నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి, శ్రీదేవి, భూదేవిల విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. గోపూజ చేశారు. భక్తులకు పులిహోర, దద్దోజనం, పంచామృతం ప్రసాదాల వితరణ చేశారు.



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చక పండితులు

భక్తి శ్రద్ధలతో తమిళ సంవత్సరాది

నారాయణవనం: మండల కేంద్రంలో తమిళులు శుక్రవారం నూతన సంవత్సరాదిని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి ఆలయాలలో భక్తుల సందడి నెలకొంది. రాత్రి వళ్లీ దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి గ్రామ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. తొలుత ధూండి వినాయక స్వామి ఆలయం నుంచి 108 పాల కుండలతో సుబ్రమణ్యస్వామి తేరును లాగుతూ, భక్తులు మేళ తాళాలతో ఊరేగింపుగా చంపకవల్లీ సమేత పరాశురేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు శరీరానికి త్రిశూలాలను గుచ్చుకుని మొక్కులు చెల్లించారు. పరాశురేశ్వరస్వామి ఆలయంలో సుబ్రమణ్య స్వామికి పాలాభిషేకం చేసి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. సముదాయంలోని అగస్త్రీశ్వరస్వామి ఆలయం, కైలాసనాధకోనలోని కామాక్షాంబిక సమేత కైలాసనాధ ఆలయంలో పూజలు చేశారు.



పాల కలశాల ఊరేగింపులో భక్తులు

ప్రభుత్వానికి మద్దతిస్తాం

- 'జగనన్నే మా భవిష్యత్తు'లో స్పష్టం చేసిన ప్రజలు

శ్రీకాళహస్తి: ప్రజా సంక్షేమమే పరమావధిగా పాటు పడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే తాము మద్దతు ఇస్తామని పలువురు ప్రజలు వైఎస్సార్ సీపీ నాయకులకు స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక శ్రీరామ్‌నగర్‌కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించినప్పుడు వారు పైవిధంగా స్పందించారు. అనంతరం ప్రజల అనుమతితో వారి ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో కరుణాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అంకయ్య, దీప, సుమలత, కాంచన, సాయినాథ్, సుమ, మునిప్రియ, మౌనిక, దివ్య, సృజన, బుజ్జమ్మ, కార్తీక్, లోకేష్, వినూత్, బాలాజీ, యాకూబ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

34వ వార్డులో..

34 వ వార్డు బీపీ అగ్రహారంలో వైఎస్సార్‌సీపీ పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు, వార్డు ఇన్‌చార్జ్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు నాగేంద్ర రెడ్డి , కవితా రెడ్డి ,గృహ సారథులు మోహన్, బాబు, మునిరామయ్య, మహేష్, వలంటీర్లు జ్ఞాన ప్రసాద్,చంద్ర పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి : 34వ వార్డులో..



తొట్టంబేడు మండలం పూడిలో..

తొట్టంబేడు మండలంలో..

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్): మండలంలోని పూడిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని పూడి కన్వీనర్ సి.నరసింహులు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఇళ్ల, ఇళ్లలోని వ్యక్తుల సెల్‌ఫోన్లకు జగనన్న స్టిక్కర్లను అంటించారు. ఎంపీటీసీ సభ్యుడు గురుస్వామి నాయుడు, మురళి యాదవ్, మునిరెడ్డి, నాగరాజు, విజయ్ నాయుడు, వలంటీర్లు పాల్గొన్నారు.

మా భూములు ఇవ్వలేం

- ఆర్డీఓ ఎదుట సుబ్బానాయుడుకండ్రిగ రైతుల ఆవేదన వ్యక్తం



సుబ్బానాయుడుకండ్రిగ రైతులతో మాట్లాడుతున్న ఆర్డీఓ చంద్రముని

వరదయ్యపాళెం: ఎన్నో ఏళ్లగా తమ అనుభవంలో ఉన్న భూములను పురావస్తు శాఖకు కేటాయించలేమని సుబ్బానాయుడుకండ్రిగ పాదిరికుప్పం ప్రాంత రైతులు సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఆర్డీఓ ముట్టంగితిప్ప భూములను పరిశీలించారు. అనంతరం సుబ్బానాయుడుకండ్రిగ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ భూములను కేటాయించలేమని స్పష్టం చేశారు. అయితే ఆ భూముల్లో ఇప్పటికే ముట్టంగి గిరిజనకాలనీ, సుబ్బానాయుడుకండ్రిగ గ్రామాలు, తాజాగా జగనన్న కాలనీకి కేటాయించారు. ఈ విషయాలను ఆర్డీఓ పరిశీలించారు. ఇక్కడ వాస్తవ పరిస్థితులను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. కలెక్టర్ నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని, అప్పటివరకు పురావస్తు శాఖవారు పనులు చేపట్టరని రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ జేసీఎస్ కన్వీనర్ చిన్నా, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజ్ పాల్గొని రైతుల ఇబ్బందులను ఆర్డీఓ దృష్టికి విన్నవించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ గౌరిశంకరరావు, సర్వేయర్ వెంకటరమణ, ఆర్ఐ వేణుగోపాల్‌లు ఉన్నారు.